


లోక కల్యాణార్థం..

శ్రీశైలంటెంపుల్: లోకకల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అర్చకులు పల్లకీ సేవ, ఊయల సేవ చేపట్టారు.



పోటెత్తిన భక్తులు

బేతంచెర్ల: శ్రీలక్ష్మీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వివిధ సేవలు నిర్వహించుకోవడంతో ఆలయానికి రూ. 4.66 లక్షల ఆదాయం వచ్చింది.



అలరించిన నృత్య ప్రదర్శన

శ్రీశైలంటెంపుల్: ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శ్రీశైల ఆలయ దక్షిణ నిత్యకళావేదికపై శనివారం ఏలూరు జిల్లాకు చెందిన వారు నిర్వహించిన నృత్య ప్రదర్శన అలరించింది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సహెర్
కర్నూలు	సా॥ 6:34	ఉ॥ 4:58
ఆదోని	సా॥ 6:33	ఉ॥ 4:56
నంద్యాల	సా॥ 6:31	ఉ॥ 4:57
ఆత్మకూరు	సా॥ 6:30	ఉ॥ 4:52
బనగానపల్లె	సా॥ 6:33	ఉ॥ 4:56

హదీస్ వెలుగు:

చాడీలు చెప్పడం, ఇద్దరి మధ్య గిల్లలు పెట్టి వారిని దూరం చేయడం, బంధువుల మధ్య సంబంధాలు తెంచడం చాలా పాపం. ఇలాంటి వాటి పట్ల దూరంగా ఉండండి. – పవిత్ర ఖురాన్

న్యూస్‌రీల్

రేపు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు(సెంట్రల్): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు ఉన్న ప్రజలు వినతులను సమర్పించుకోవచ్చన్నారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, డివిజినల్, మునిసిపల్ కార్యాలయాల్లోనూ నిర్వహిస్తామన్నారు.

వైద్యులకు ఏఐ ఎంతో ఉపయోగం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ

కర్నూలు(హాస్పిటల్): రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) ఎంతో ఉపయోగపడుతుందని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ అన్నారు. శనివారం కళాశాలలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో 'ప్రజారోగ్య రీసెర్చ్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర' అనే అంశంపై ఇంటర్నీస్, పీజీ విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ మాట్లాడుతూ.. వైద్యరంగంలో ఇమేజింగ్ టెక్నాలజీ, డేటా అనలైజేషన్ మొదలైన విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మంచి ఫలితాలు ఇస్తోందన్నారు. రాబోయే కాలంలో ప్రజారోగ్యానికి అవసరమయ్యే ఏఐని ఉపయోగించుకుని చక్కటి ప్రణాళికలు రూపొందించుకోవచ్చని చెప్పారు. కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ పి. సుధాకుమారి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో తక్కువ సమయంలో లక్షలాది మంది రోగుల డేటాను అనలైజ్ చేయవచ్చన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అవసరమైన మేరకు ఉపయోగించుకోవాలని, ప్రతి దానికీ దాని మీదే ఆధారపడితే వైద్యులకు, రోగులకు మధ్య హ్యూమన్ టచ్ మిస్ అవుతుందని కొందరు అన్నారు. ఏఐలో డేటా, సాంకేతిక తేడాలు వస్తే ఫలితాలు కూడా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. సెమినార్‌లో ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభప్రద, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డీసీహెచ్ఎస్‌లు డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ రవినాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ పుష్పలత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానానికి భారీగా విరాళాలు



దేవస్థాన పథకాలకు విరాళాలు అందిస్తున్న నెల్లూరుకు చెందిన దాతలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానానికి పలువురు భక్తులు భారీగా విరాళాలు సమర్పించారు. శనివారం రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌కు చెందిన కనకదుర్గ అన్నప్రసాద వితరణకు రూ.2,00,232 విరాళాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములకు అందజేశారు. అలాగే నెల్లూరుకు చెందిన బి.పల్లవి ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1,00,011, గోసంరక్షణనిధి పథకానికి బి.మౌనిక రూ.1,00,011, అన్నప్రసాద వితరణకు యామిని సురేష్ రెడ్డి రూ.1,00,011, అన్నప్రసాద వితరణకు బసిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.1,00,011, గో సంరక్షణ నిధి పథకానికి బసిరెడ్డి సాయిచరణ్ రూ.1,00,011 విరాళాన్ని అందజేశారు. ఆయా విరాళాలను క్యూలైన్ల సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. విరాళాలు అందించిన దాతలకు దేవస్థానం తరుపున స్వామివారి శేషవస్త్రాలను, లడ్డూప్రసాదాలను, జ్ఞాపికలను అందించి సత్కరించారు.

దబ్బులు ఏట్లో పారేసినా లెక్క పెట్టి పారేయాలన్నది పెద్దల మాట. అంటే చేతితో డబ్బులు లెక్క పెట్టి పారేస్తూ ఉంటే దాని విలువ తెలుస్తుందని భావన. అలాగే మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయినీ ఏదైనా పుస్తకంలో రాసుకుంటే నెల చివరలో దేనికెంత ఖర్చు పెట్టాము.. ఎక్కడ అనవసరంగా ఖర్చు చేస్తున్నాము.. ఏ ఖర్చులు తగ్గించుకోవాలి.. ఎక్కడ మిగిలించాలనే విషయాలు తెలుస్తాయి. దీన్ని బట్టే ఫ్యామిలీ బడ్జెట్ రూపొందించుకోవచ్చు. కానీ ఇటీవల డిజిటల్ పేమెంట్స్, ఆన్‌లైన్ కొనుగోళ్ల పుణ్యమా అని ఎంత డబ్బు వస్తున్నా ఇట్టే అయిపోతోంది. లెక్క పెట్టకుండా ఖర్చు చేయడం వల్లే ఈ సమస్య వస్తోందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.



డిజిటల్ చెల్లింపులు.. 'ఖాతా'కు చిల్లులు!

పెరిగిన అనవసర ఖర్చు

- ధర తెలుసుకోవడం దాదాపుగా మానేశారు
- రూ.5 మొదలు వేల రూపాయల లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే..
- తలకిందులవుతున్న ఫ్యామిలీ బడ్జెట్
- ఎంత సంపాదిస్తున్నా ఇట్టే అయిపోతుందనే భావన
- కోవిడ్ తర్వాత అన్నీ డిజిటల్ చెల్లింపులే..
- చిల్లర కొరత నేపథ్యంలోనూ మారిన తీరు

సండే స్పెషల్

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో ప్రస్తుతం అన్ని రకాల వ్యాపారాలు ఎక్కువగా డిజిటల్ పేమెంట్స్ ద్వారానే సాగుతున్నాయి. ఒకప్పుడు ఫోన్ పే, గూగుల్ పే లాంటివి ఉపయోగించాలంటే భయపడే జనం ఇప్పుడు అవలీలగా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఎంతగా అంటే రూ.5 నుంచి వేల రూపాయల వరకు ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు చేస్తున్నారు. ఏదైనా కొనుగోలు చేసినా, ఎవరికైనా డబ్బు పంపాలన్నా, అప్పు ఇవ్వాలన్నా, తీసుకున్న రుణం తీర్చాలన్నా, ఇతర ఎలాంటి లావాదేవీలైనా సరే డిజిటల్ పేమెంట్ తప్పనిసరి అవుతోంది. ఎంత ఖర్చు పెడుతున్నారో తెలియనంతగా వీటి వినియోగం ఉంటోంది. అయితే పెట్టే ఖర్చు మొత్తం బ్యాంకు ఖాతా ద్వారానే జరుగుతోంది. దీన్నిబట్టి ఎవరికి ఎంత డబ్బులు వస్తున్నాయి, ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత ఏఏ ఖాతాలకు మళ్లిస్తున్నారు, ఎవరెవరికి చెల్లిస్తున్నారు, వీరికి ఎవరి నుంచి డబ్బులు వస్తున్నాయనే విషయాలన్నీ బ్యాంకుల వారికి తెలిసిపోతోంది. అది చిన్న మొత్తమైనా, పెద్ద మొత్తమైనా సరే అన్ని వివరాలు ఆన్‌లైన్ పేమెంట్స్ ద్వారా మనకు తెలియకుండానే బ్యాంకులకు/ప్రభుత్వానికి చెప్పేస్తున్నాయన్న మాట.

➤ కర్నూలు నగరంలోని ఎ.క్యాంపునకు చెందిన వెంకట్ ఓ ప్రైవేటు కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఆయన జీతం నెలకు రూ.60వేలు. వచ్చిన జీతంతో ఇంట్లోని నలుగురు కుటుంబసభ్యులతో హాయిగా జీవిస్తున్నాడు. అయితే ఇటీవల కాలంలో నెలాఖరుకు అకౌంట్‌లో డబ్బులన్నీ అయిపోయినట్లు గమనిస్తున్నాడు. ఇంత డబ్బు ఏమైందని పరిశీలిస్తే అదంతా డిజిటల్ పేమెంట్స్ ద్వారా తానే ఖర్చు చేసినట్లు నిర్ధారించుకున్నాడు.



➤ ఆదోనికి చెందిన నాగేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. చిరుద్యోగమే అయినా 20 ఏళ్లకు పైగా సీనియారిటీ ఉండటంతో జీతం రూ.లక్షకు పైగా వస్తోంది. మొదట్లో తాను ఖర్చుచేసిన ప్రతిదీ ఓ పుస్తకంలో రాసుకునే అలవాటు ఉండేది. అన్ని ఖర్చులు పోను నెలకు 30శాతం దాకా మిగిలేది. కానీ ఇటీవల డిజిటల్ అకౌంట్‌లో ఖర్చు పెడుతూ లెక్క రాసుకోవడం మానేశాడు. నెల తిరిగేసరికి బ్యాంకు ఖాతా ఖాళీ అవుతోంది. ఎందుకిలా అని ప్రశ్నించుకుంటే ఆన్‌లైన్‌లో తెలియకుండానే తానే ఖర్చు చేస్తున్నట్లు తెలుసుకున్నాడు.

లెక్కలేకుండా ఖర్చు పెట్టేస్తున్నారు

ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా బ్యాంకు ఖాతా ఖాళీ అయ్యేవరకు మనం ఎంత ఖర్చు పెట్టామో తెలియని పరిస్థితి. దీనికితోడు ఏ వస్తువును ఎంతకు కొనుగోలు చేస్తున్నారో కూడా తెలియకుండా, బేరమాడకుండా కొనేస్తున్నారు. సాధారణంగా మనం కిరాణా దుకాణానికి వెళ్తే సరుకులకు దేనికి ఎంత బిల్లు వేశాడో చూస్తాము. కానీ డిజిటల్ పేమెంట్స్ కారణంగా ఇవేమీ పట్టించుకోవడం లేదు. షాపువారు ఎంత చెబితే అంత చెల్లించి వచ్చేస్తున్నారు. దీనివల్ల డబ్బు విలువ చాలా మందికి తెలియకుండా పోతోంది. ముఖ్యంగా ఈ తరం యువతకు అస్సలు తెలియడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



బ్యాంకుల్లోనూ పలుచబడిన జనం



ఒకప్పుడు బ్యాంకులకు వెళ్తే అక్కడ పనిపూర్తి చేసుకుని తిరిగి రావడానికి గంట నుంచి రెండు గంటల సమయం పట్టేది. కోవిడ్ తర్వాత ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చింది. అప్పటి వరకు వివిధ రకాల పథకాల సొమ్ము అకౌంట్‌లో ప్రభుత్వం వేస్తే దానిని తీసుకోవడానికైనా బ్యాంకులకు, ఏటీఎంలకు వెళ్లేవారు. ఇప్పుడు డిజిటల్ పేమెంట్స్ కారణంగా డబ్బు ఎలా వస్తుందో, ఎలా పోతుందో కూడా తెలుసుకోలేకపోతున్నారు. దాదాపుగా అన్ని చోట్లా ఏటీఎంలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రుణాలను సైతం బ్యాంకు యాప్‌ల ద్వారానే నిమిషాల్లో తీసుకునే సౌలభ్యం వచ్చింది. కేవలం కరెంట్ బ్యాంకు ఖాతాలు ఉన్న కొద్ది మంది వ్యాపారులు మాత్రమే పెద్ద మొత్తంలో డబ్బులు వేయడానికి, డ్రా చేయడానికి మాత్రమే బ్యాంకులకు వెళ్తుండటం గమనార్హం. ఖాతాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి, అనుమానాలు తీర్చుకోవడానికి మాత్రమే బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు.

కోవిడ్ తర్వాత ఊపందుకున్న పేమెంట్స్

డిజిటల్ పేమెంట్స్ రూపంలో పదేళ్ల క్రితం డెబిట్, క్రెడిట్‌కార్డులు, గిఫ్ట్‌కార్డులు వచ్చాయి. కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసి వాటిని వ్యాపార దుకాణాల్లో స్క్రాచ్ చేసి డబ్బులు చెల్లించేవారు. కొంత కాలం తర్వాత ఇవే కార్డుల ద్వారా ఆన్‌లైన్‌లోనే వస్తువులను కొనుగోలు చేసే అవకాశం వచ్చింది. కోవిడ్ అనంతరం వ్యాపార లావాదేవీల్లో మరింత సరళతరం వచ్చింది. అప్పటి వరకు స్తబ్దుగా ఉన్న ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్‌ల ద్వారా జనం డబ్బు చెల్లించడం, తీసుకోవడం ప్రారంభించారు. కోవిడ్ కారణంగా డబ్బుల మార్పిడి వల్ల ఎక్కడ వైరస్ అంటుకుంటుందోనని భయపడి ఈ పేమెంట్స్‌కు అలవాటు పడ్డారు. ఎంతగా అంటే రూ.5ల కొనుగోలుకు సైతం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు చెల్లిస్తున్నారు. మొదట్లో ఇలా డబ్బులు తీసుకోవడానికి ఇష్టపడని వ్యాపారులు సైతం క్రమంగా అంగీకరించక తప్పని పరిస్థితి. చిల్లర కొరత కారణంగా కూడా డిజిటల్ పేమెంట్స్ ఊపందుకున్నాయి.

చిల్లర కొరత తీరింది



మాది జనరల్ స్టోర్. రూ.10 నుంచి రూ.5వేల వరకు వివిధ రకాల వస్తువులు విక్రయిస్తాం. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రతిరోజూ ఎంతో మంది వస్తుంటారు. ఈ క్రమంలో చిల్లర కొరత బాగా ఎదురయ్యేది. ముఖ్యంగా రూ.10, రూ.20 నోట్ల కొరత కారణంగా ఇబ్బంది పడేవాళ్లం. డిజిటల్ పేమెంట్స్ రాకతో చిల్లర సమస్య తీరింది. 90 శాతం మంది వీటి ద్వారానే చెల్లింపులు చేస్తున్నారు.

– జి.రాజశేఖర్, వ్యాపారి, కర్నూలు

80 శాతం పైగా డిజిటల్ పేమెంట్సే..



మాకు హోటల్, కంప్యూటర్ విడిభాగాల వ్యాపారాలు ఉన్నాయి. కోవిడ్‌కు ముందు ఎక్కువగా లావాదేవీలన్నీ నగదు రూపంలో జరిగేవి. కోవిడ్ తర్వాత ప్రతి ఒక్కరూ డిజిటల్ పేమెంట్ చేస్తున్నారు. 80 నుంచి 90 శాతం వీటినే వినియోగిస్తున్నారు. ఫలితంగా మాకు కూడా ప్రతిరోజూ బ్యాంకుకు వెళ్లి డబ్బులు జమ చేసే శ్రమలేదు. మా వద్ద పనిచేసే ఉద్యోగులకు మాత్రం వారి సౌలభ్యం కోసం నగదు రూపంలో జీతం ఇస్తున్నాం.

– భూమా కిశోర్, వ్యాపారి, కర్నూలు

ఎంత ఖర్చు చేస్తున్నామో తెలియట్లేదు



గతంలో డబ్బు చేతిలో ఉంటే చూసి ఖర్చు పెట్టేవారం. నగదు రూపంలో డబ్బులు ఉండటం వల్ల దేనికెంత ఖర్చు చేస్తున్నామో తెలిసేది. కానీ ఇప్పుడంతా డిజిటల్ పేమెంట్స్ కావడంతో ఎంత ఖర్చు చేస్తున్నామో అర్థంకాని పరిస్థితి. తెలియకుండానే నెలలో 20 నుంచి 30 శాతం ఎక్కువ ఖర్చు పెట్టేస్తున్నాం.

– సాయిరామ్, ప్రభుత్వ ఉద్యోగి, కర్నూలు

జెడ్పీ నిధుల తగ్గింపుతో ఇబ్బందులు

- పీఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి


కర్నూలు(అర్బన్): జిల్లా పరిషత్ (జెడ్పీ)లకు విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. జిల్లాకు వచ్చిన పీఆర్అండ్ఆర్‌డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, డైరెక్టర్ కృష్ణతేజను శనివారం కలిసి వినతిపత్రం అందించారు. జెడ్పీకి 15 శాతం కింద రూ.25 కోట్ల మేర నిధులు విడుదలవుతున్నాయని, జిల్లాలోని సీపీడబ్ల్యూఎస్ పథకాల ఆపరేషన్, నిర్వహణకు వ్యయం అవుతున్న రూ.80 కోట్లను భరించడం చాలా కష్టంగా మారిందన్నారు. ఇంత కష్టాలు ఉన్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులను 10 శాతానికి తగ్గింపు నిర్ణయాన్ని పునః సమీక్షించాలని కోరారు. లేని పక్షంలో కనీసం రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులనైనా విడుదల చేయాలని కోరారు. అలాగే జెడ్పీ పాత పరిపాలనా భవనాన్ని రాష్ట్ర పర్యాటక శాఖకు లీజుకు వచ్చే ప్రతిపాదనను కూడా త్వరగా పరిశీలించి తగు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల పలు రకాల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. జెడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓలు వినియోగిస్తున్న ప్రభుత్వ వాహనాలు రవాణా శాఖ నిబంధనల మేరకు కాలాతీతమైనందున ఇద్దరు అధికారులు అద్దె వాహనాలు వినియోగించుకునేందుకు అనుమతితో పాటు వాటి బాడుగలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో లిఫ్ట్ సౌకర్యం కోసం రూ.48 లక్షల అంచనాతో దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు పంపిన ప్రతిపాదనలపై ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు ఉన్నతాధికారులతో చైర్మన్ సుదీర్ఘంగా చర్చించారు.



పీఆర్ ప్రిన్సిపల్ డైరెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

వడగండ్లు.. కడగండ్లు

కర్నూలు(అగ్రికల్చర్)/సి.బెళగల్: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వడగండ్లతో కూడిన అకాల వర్షాలు కురిశాయి. దీంతో పలు గ్రామాల్లో దాదాపు గంటకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వడగండ్ల వానలతో పాటు గాలి తీవ్రత ఉండటంతో పలుచోట్ల మామాడితోటల్లో కాయలు నేలరాలాయి. చాలా చోట్ల రాళ్లతో కొట్టినట్లుగా వర్షం కురిసింది. సి.బెళగల్‌తో పాటు కంబదహాల్, కృష్ణదొడ్డి, వెల్దుర్తి, ఆస్పరి మండలంలో చిన్నహోతూరులో భారీ చినుకులలో వడగండ్లు కురిశాయి. వర్షాలతో భానుడి భగభగలు కొద్దిగా తగ్గడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఊరట పొందారు. ఆది, సోమవారాల్లో కూడా అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది.





కర్నూలులో వర్షం కురుస్తున్న దృశ్యం

కష్టపడి పనిచేస్తే లక్ష్యం చేరుకోవచ్చు

- హైకోర్టు జడ్జి భానుమతి

కర్నూలు సిటీ: న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టపడి పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ బి.ఎస్ భానుమతి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన న్యాయవాద సంఘం వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాకు చారిత్రాత్మక పేరుందని, ఈ జిల్లా నుంచి చాలా మంది ఉన్నత న్యాయమూర్తులుగా రాణించారన్నారు. న్యాయపరంగా జిల్లా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు.

➤ హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తాను ఈ జిల్లాకు చెందిన వాడినని, జిల్లా గురించి తనకు మంచి అవగాహన ఉందన్నారు. కక్షిదారులకు న్యాయవాదులు అందుబాటులో ఉండి పని చేస్తే విజయాలు సొంతం అవుతాయన్నారు.

➤ జస్టిస్ ఎన్.హరినాథ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు స్థానికంగానే కాకుండా అన్ని ప్రాంతాల్లో తిరిగి న్యాయ సేవలను కక్షిదారులకు అందించాలన్నారు. న్యాయవాది పనితనంపై ఆధారపడి కక్షిదారులకు న్యాయం అందుతుందన్నారు.

➤ న్యాయమూర్తి జస్టిస్ ఎ.హరినాథశర్మ మాట్లాడుతూ తాత్కాలిక ఆదాయానికి ఆశపడకుండా జూనియర్ న్యాయవాదులు పని చేస్తే భవిష్యత్తులో అభివృద్ధి వైపు వెళ్తారన్నారు. ప్రస్తుతం న్యాయవాదులు సాంకేతికతను అందిపుచ్చుకొని వృత్తిలో నైపుణ్యం పొందాలన్నారు.

➤ న్యాయవాద సంఘం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, బార్ కౌన్సిల్ సభ్యులు పి.రవిగువేరా, బార్ అధ్యక్ష, కార్యదర్శులు బి.కృష్ణమూర్తి, బి.ఎస్ రవికాంత్, ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు సి.నాగేంద్రనాథ్, ఎ.రామసుబ్బారెడ్డి, శివరామయ్య, జోగయ్య శర్మ, వై.జయరాజ్, ప్రభుత్వ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ భానుమతి



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భానుమతితో జిల్లా న్యాయమూర్తులు

31 వరకు మహానందీశ్వరుడి నిరంతర దర్శనం

మహానంది: మహానందీశ్వరుడి దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీశైలం జరిగే ఉగాది ఉత్సవాలకు తరలివచ్చే భక్తజనం తిరుగు ప్రయాణంలో మహానందీశ్వరుడిని దర్శించుకుంటారన్నారు. ఈ మేరకు భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిరంతరంగా దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లకు నివేదన అనంతరం దర్శనాలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

క్లుప్తంగా

టిప్పర్ కింద పడి వ్యక్తి దుర్మరణం

బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శని వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మ రణం చెందాడు. గూడూరు మండలం నాగలా పురం గ్రామానికి చెందిన కురువ సుధాకర్, తన సోదరుడు కుమారుడు శివతో కలిసి మద్దిలేటి నరసింహస్వామి ఆలయానికి బైక్‌పై వచ్చారు. స్వామి దర్శనం అనంతరం స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కింద పడటంతో టిప్పర్లు టైర్ల కురువ సుధాకర్ (44)పై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శివ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కుని ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రాణం తీసిన విద్యుదాఘాతం


జయరాం పార్థర్ (ఫైల్)

ఆదోని అర్బన్: విద్యు దాఘాతంతో ఓ యువ కుడు మృతిచెందాడు. ఈ దుర్ఘటన శనివారం ఆదోని మండలం సాదా పురం గ్రామంలో చోటు చేసుకుంది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన 16 మంది ఆదోని మండలం సాదాపురం గ్రామంలో త్రీఫేజ్ విద్యుత్ లైనింగ్ పనులు చేస్తున్నారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఉం డగా.. ఒకదానిని మాత్రమే ఆఫ్ చేశారు. రెండో ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేయకుండా పనులు చేస్తుం డగా.. జార్ఖండ్ రాష్ట్రంలోని లోడాసోయి గ్రామా నికి చెందిన జయరామ్‌పార్థర్(24) విద్యుత్‌షా క్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. మృతుని బంధువులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు చెప్పారు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి


మృతిచెందిన వరుణ్‌సాయి

కోడుమూరు రూరల్: ఈతకు వెళ్లి ప్రమాదవ శాత్తు ఒక బాలుడు నీట మునిగి మృతిచెందాడు. ఈ ఘటన శనివారం పులకుర్తి గ్రామంలో చో టు చేసుకుంది. గ్రామా నికి చెందిన సత్యన్న, మల్లీశ్వ రీ దంపతుల పెద్ద కుమారుడు వరుణ్ తేజ్ (7) కోడుమూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో 2వ తరగతి చదువుతున్నాడు. అయితే ఒంటిపూ ట బడులు కావడంతో శనివారం మధ్యాహ్నం పాఠశాల నుంచి ఊరికి వెళ్లాడు. ఇంటి సమీపం లో ఉన్న సుంకులమ్మ వంకకు బాలుడు ఈతకు వెళ్లాడు. అయితే ఈత సరిగా రాకపోవడం, వంక లోతుగా ఉండడంతో వరుణ్‌తేజ్ నీటిలో మునిగి పోయాడు. చుట్టుపక్కల ఎవ్వరూ లేకపోవడంతో బాలుడు నీట మునిగి మృతిచెందాడు. కూలి పనికి వెళ్లి వచ్చిన తండ్రి కుమారుడి కోసం వెత కగా వంకలో మృతదేహం కనిపించింది. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమారుడు నీట ము నిగి మృతిచెందడంతో అప్పుడే నూరేళ్లు నిండా యా నాన్న అంటూ ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చూపరులను సైతం కంటతడి పెట్టించింది. బాలుడు నీట మునిగి మృతిచెందడంతో గ్రామం లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

ఉల్లాస్.. తుస్..!

ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటారు. మహిళ చదువుకుంటే ఆమెలో ఆత్మవిశ్వాసం పెరిగి పిల్లల పెంపకంతో పాటు ఆర్థిక వ్యవహారాల్లో స్వతంత్ర్యంగా వ్యవహరించనుంది. కుటుంబానికి సారథిగా ఎదిగి రాణించే అవకాశం కలుగుతుంది. ఈ నేపథ్యంలో మహిళల్లో అక్షరాస్యత శాతం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యం నీరుగారిపోతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం అధికారుల పర్యవేక్షణ లేక తుస్సుమంది. నేడు పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు పలు చోట్ల అభ్యసన తరగతులు చేపట్టకపోవడం, పుస్తకాలు సైతం పంపిణీ చేయకపోవడం విడ్డూరం.

- కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు
- గ్రామాల్లో కానరాని అభ్యసనా తరగతులు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- నేడు పరీక్ష ..అభ్యాసకుల ఆందోళన
- జిల్లాలో పరీక్షకు హాజరు కానున్న 26,784 మంది

నంద్యాల(న్యూటౌన్): గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరా స్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం జిల్లాలో తుస్సుమంది. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో ఎక్కడా అభ్యసనా తరగ తులు సక్రమంగా నిర్వహించలేదనే విమర్శలు వినిపి స్తున్నాయి. నేడు ఆదివారం జరగనున్న అర్హత పరీక్ష గురించి వారికి తెలియదంటున్నారంటే అధికారుల తీరు ఎలా ఉందో అర్థమవుతోంది. ప్రస్తుత రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు నిర క్షరాస్యత అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఉల్లాస్ పేరుతో చదవడం, రాయడం నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు. పొదుపు సంఘాల మహిళలు, పాఠశా లల్లో పని చేస్తున్న వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఆయాలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆయాలకు రాత్రి పూట రెండు గంటల పాటు అభ్యసనా తరగతులు నిర్వహించాలి. జిల్లాలోని ప్రతి మండలం నుంచి 1000 మంది చొప్పున మొత్తం 26,784 మందిని గుర్తించారు. వీరికి గత ఏడాది డిసెంబర్ 24 నుంచి తొలి విడతగా అభ్యసనా తరగతులు ప్రారంభిం చారు. వీరిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎక్కువ మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులే. వీరికి బోధించేందుకు ప్రతి పది మందికి ఒకరు చొప్పున సంఘంలో విద్యావంతులైన ఒక స్వచ్ఛంద శిక్షకురాలిని నియమించారు. రోజుకు రెం డు గంటల పాటు ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేం ద్రం, సామాజిక భవనం, ప్రభుత్వ పాఠశాల ఆవర ణలో ఎక్కడో ఒక చోట అభ్యసనా తరగతులు నిర్వ హించాలి. అభ్యసనా సామగ్రి కూడా ప్రభుత్వం అందజేసింది. అయితే ఉల్లాస్ కార్యక్రమంలో గ్రామాల్లో అభ్యసనా తరగతులు తూతూ మంత్రం గా సాగినట్లు తెలుస్తోంది. నమోదైన మహిళలందరికీ వలంటీర్లు ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష ఈ నెల 23వ తేదీన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించేందుకు సన్నద్ధం చేశారు.


గ్రామంలో నిరక్షరాస్యులకు చదువు చెబుతున్న అధికారులు (ఫైల్)

జిల్లాలో ఇలా..

పరీక్ష కేంద్రాలు : 760
పరీక్ష రాయనున్న వారు : 26,784
పరీక్ష తేదీ : 23-03-2025
సమయం : ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య

ఎలా రాయాలో? ఏమి రాయాలో!

ఈనెల 23న ఉల్లాస్ పరీక్ష ఉండటంతో అభ్యసకులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో ఎక్కడా సక్రమంగా అభ్యసనా తరగతులు జరగలేదని.. ఎక్కడో జరిగినా అవి తూతూ మంత్రంగా జరి గాయని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు కూడా ఉల్లాస్ శిక్షణ తరగతులు పర్యవే క్షణ చేయలేదని, అక్కడక్కడా ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డ్వాక్రా మహిళలు కనీసం ఒక్క రోజు కూడా అభ్య సన తరగతులు నిర్వహించలేదని, చదువుకునేం దుకు ఒక్క పాఠ్యపుస్తకం ఇవ్వలేదు చెబుతున్నారు. ఈ నెల 23వ తేదీన అర్హత పరీక్ష నిర్వహిస్తారని తెలి సిందని, ఆ పరీక్షలో ఏమి రాయాలో, ఎలా రాయా లో తెలియక ఆందోళనగా ఉందని చెబుతున్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో అభ్యసనా తరగతుల నిర్వ హణకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు పెట్టి పాఠ్య పుస్తకాలు, అభ్యాసకుల హాజరు పట్టికలు ముంద్రిం చింది. వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయక పోవడంతో స్థానిక వెలుగు కార్యాలయాల్లో మూల న మగ్గుతున్నాయి. మహిళలందరినీ విద్యావంతు లు చేయాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్యానికి అధికారులుతూట్లు పొడుస్తున్నారని, రూ.కోట్లు ప్రజాధనం వృథా అవుతుందని జిల్లాలో పలువురు విమర్శిస్తున్నారు.

ఒక్క రోజూ కూడా తరగతులు నిర్వహించ లేదు



మాది కానాల గ్రామం. ఇక్కడ ఒక్క రోజు కూడా అభ్యసనా తరగతులు నిర్వ హించలేదు. మాకు ఒక్క పాఠ్యపుస్తకం ఇవ్వలేదు. అసలు ఉల్లాస్ కార్యక్రమం గురించే తెలియదు. పరీక్షలు ఎక్కడ పెడతారు? ఏమి రాయాలో తెలియదు. అధికారులెవ్వరూ ఒక్క రోజూ కూడా రాలేదు. మమ్మల్ని ఏమి అడగలేదు.

– కమాల్‌బీ, నిరక్షరాస్యురాలు, కానాల, నంద్యాల మండలం

తరగతులు నిర్వహించారు

ఉల్లాస్ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో వలంటీర్లు రోజూ అభ్యసనా తరగతులు నిర్వహించారు. తాను, మా సిబ్బంది పర్యవేక్షించాం. ఫొటోలు కూడా మా ఉన్నతాధికారులకు అప్లోడ్ చేశాం. పరీక్షలు రాసే విధంగా అభ్యాసకులను ఇప్పటికే సిద్ధం చేశాం.

–భాస్కరరెడ్డి, నోడల్ ఆఫీసర్, నంద్యాల

చంద్రబాబుకు తొత్తుగా మందకృష్ణ మాదిగ

- మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి

కర్నూలు(టౌన్): మరుగున పడిన ఎస్సీ వర్గీకర ణను ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి యూపీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉషా మెహ్రా కమిషన్ వేయించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. శని వారం సాయంత్రం స్థానిక ఎస్టీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు మాదిగ జాతికి ప్రతినిధిగా చెప్పుకునే మందకృష్ణ మాదిగ చంద్రబాబుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. రాజకీయ పదు వుల్లో కూడా రాష్ట్రంలో ముగ్గురు మాదిగ కులస్థు లకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు ఇచ్చి గౌరవం కల్పించిన ఘనత దివంగత వైఎస్సార్‌కే దక్కుతుం దన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి ప్లీనరీ లోనే ఎస్సీ వర్గీకరణ అంశంపై తీర్మానం చేశార న్నారు. 30 ఏళ్లకు పైగా పోరాటంలో మాదిగలకు సుప్రీం కోర్టు తీర్పు వల్ల న్యాయం జరుగుతుందని, దీన్ని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోంద న్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా రెండు కళ్ల సిద్ధాంతం మానుకోవాలని, సుప్రీం కోర్టు తీర్పు లేకపోతే ఆయన ఎప్పటికీ వర్గీకరణకు ఆమోదం తెలిపేవాడు కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో అమరులైన ఏడుగురికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని మందకృష్ణను డిమాండ్ చేశారు.

విత్తనాల డీలర్లకు లైసెన్స్ తప్పనిసరి


డీలర్ల కరదీపిక బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

కర్నూలు(అగ్రికల్చర్): విత్తనాల డీలర్లకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, ఎరువులు, పురుగుమందులు కూడా లైసెన్స్‌తోనే విక్రయించాలని రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్ అన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా ఫర్టిలైజర్ దుకాణాలు నిర్వ హించుకోవాలని సూచించారు. కర్నూలు, పత్తికొండ సబ్ డివిజన్‌లోని మండలాలతో పాటు గోనెగండ్ల మండలాలకు చెందిన డీలర్లకు జిల్లా వ్యవసాయ అధి కారుల సంఘం నాయకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ...ప్రతి డీలరు లైసెన్స్ కాపీలను దుకాణంలో అందరికి కనిపిం చే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా వ్యవ సాయ అధికారి పీఎల్ వరలక్ష్మి మాట్లాడుతూ.. ఎరు వులు, విత్తనాలకు కొంతమంది కృత్రిమ కొరత సృష్టి స్తుంటారని, ఇది మంచిది కాదన్నారు. ఈ సందర్భం గా డీలర్లకు ఉపయోగపడే విధంగా కరదీపిక బుక్‌లె ట్‌ను విడుదల చేశారు. జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విశ్వనాథ్, దస్తగిరిరెడ్డి, ఆత్మ డీపీడీ శ్రీలత, ఏడీఏలు సాలురెడ్డి, మహమ్మద్ ఖాద్రీ, మోహన్‌విజయ్, అరుణకుమారి, తెలుగు రాష్ట్రాల సీడ్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధ ర్‌రెడ్డి, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్ల సంక్షేమ సంఘం నేతలు అశోకానందరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నేతలు రామకృష్ణ, మధుమతి తదితరులు పాల్గొన్నారు.



కర్రలపై 450 కి.మీ పాదయాత్ర

దారి పొడవునా వడివడిగా అడుగులు వేసుకుం టూ కన్నడిగులు శ్రీగిరి వైపు సాగిపోతున్నారు. వారిలో కొందరు కాళ్లకు కర్రలకు కట్టుకుని నడుస్తూ భక్తిని చాటుతున్నారు. కర్ణాటక రాష్ట్రం భాగల్‌కోట్ జిల్లా నీల్లోఖేరీ గ్రామానికి చెందిన కృ ష్ణగౌడు ఆరు అడుగుల ఎత్తైన కర్రలతో, మంజు నాథ్ తల్వార్, మండేస్‌దేవూర్ శివ్‌దర్వార్, హను మంత్‌తల్వార్ నాలుగు అడుగుల ఎత్తైన కర్రలతో శ్రీశైలానికి వెళ్తున్నారు. తొమ్మిది రోజుల క్రితం బయలుదేరి దాదాపు 450 కి.మీ ప్రయాణించి జూపాడుబంగ్లా చేరుకున్నారు. మల్లన్న స్వామి తమ కోర్కెలు నెరవేర్చడంతో కర్రలపై నడుస్తూ మొక్కు తీర్చుకుంటామని వారు తెలిపారు.

– జూపాడుబంగ్లా


పాదయాత్రగా తరలివస్తున్న కన్నడ భక్తులు


మల్లన్న దర్శనానికి బారులుదీరి..

శ్రీశైలానికి తరలివస్తున్న కన్నడిగులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల క్షేత్రానికి కన్నడిగులు భారీగా తరలివస్తున్నారు. ఉగాది మహోత్సవాలు సమీపిస్తుం డటంతో వేలాది మంది భక్తులు పాదయాత్రగా, వాహ నాల్లో చేరుకుంటున్నారు. కర్ణాటక, మహారాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజ నంతో క్షేత్ర వీధులు కిటకిలాడుతున్నాయి. పాతాళగం గలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లన్న దర్శ నానికి బారులుదీరారు. ఉగాది ఉత్సవాలను పురస్క రించుకుని ఈ నెల 26వ తేదీ వరకు కన్నడ భక్తుల కోసం విడతల వారీగా మల్లన్న స్పర్శదర్శనాన్ని ఏర్పాటు చేశారు. కన్నడ భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది.

ఆకట్టుకోని పవన్ ప్రసంగం



పవన్ ప్రసంగిస్తున్న సమయంలో ఖాళీ కుర్చీలు, ప్రసంగం మధ్యలోనే మహిళలు, ప్రజల ఇంటిబాట

పాణ్యం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఇప్పటికీ తాము చేసిన అభివృద్ధి ఇదీ అని చెప్పుకోలేకపోతున్నారు. ఎంతసేపు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడంతోనే సరిపెడుతున్నారు. శని వారం కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఇదే పంథా కొనసాగిం చారు. దీంతో ఆయన ప్రసంగానికి ప్రజల నుంచి స్పందన కరువైంది. కార్యక్రమం నిర్వహించిన ఊరి పేరు పూడిచెర్ల అనబోయి ఉప్పలపాడుగా సం బోధించారు. సభకు పొదుపు సంఘాల మహిళలను పెద్ద ఎత్తున తరలించారు. అయితే పవన్ ప్రసంగి స్తుండగానే మహిళలు ఇంటిబాట పట్టడం కనిపిం చింది. ఇకపోతే కర్నూలు జిల్లాలో కూటమి ఎమ్మె ల్యేలు పది మంది ఉండగా.. కార్యక్రమంలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొనడం గమనార్హం.

కోసిగిలో 'గరివిడి లక్ష్మీ' షూటింగ్

కోసిగి: గరివిడి లక్ష్మీ చిత్ర యూనిట్ సభ్యులు శని వారం కోసిగిలోని దొరల ఇంటి ఆవరణలో షూటింగ్ చేశారు. గరివిడి లక్ష్మీ అనే సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. కోసిగిలోని దొరల ఇంటిలో గ్రామీణ ప్రాంత సర్పంచ్ సన్నివేశం చిత్రీకరించారు. సాయంత్రం గ్రామ సమీపంలో ఓ మొక్కజొన్న పైరులో మరికొన్ని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు యూనిట్ సభ్యులు తెలిపారు. గ్రామంలో దొరల ఇంటిలో షూటింగ్ జరుగుతుండడంతో చుట్టు పక్కల గ్రామాల నుం చి ప్రజలు చూడడానికి ఎగపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు కల్పించారు.


హీరోయిన్ ఆనందితో దొరల కుటుంబ సభ్యులు

చట్టాలపై అవగాహన అవసరం


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీపీఓ శారద

కర్నూలు(అర్బన్): బాలల పరిరక్షణ, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని డీసీపీఓ శారద కోరారు. శనివారం సాయంత్రం స్థానిక పెద్దపాడులో జేజే యాక్ట్, పోక్సో యాక్ట్‌పై బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ బాల బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నుంచి రక్షించేందుకు 2012లో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింద న్నారు. బాల బాలికలపై ఎక్కడైనా లైంగిక వేధిం పులు జరిగితే ఫిర్యాదు చేసేందుకు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా ఈ బాక్స్ ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. లీగల్ కం ప్రొఫెషనల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎవరైనా నేరాలకు గురైన ప్పుడు అలాంటి వారిని బాలల న్యాయమండలి ముందు ప్రవేశ పెడతామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జమీలబేగం, చోటీమాబే గం,ప్రొటెక్షన్ ఆఫీసర్ పద్మ, నాన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దీపారాణి, డీసీపీయు సిబ్బంది శ్వేత పాల్గొన్నారు.

పిడుగుపాటుతో రైతుకు అస్వస్థత


రైతును ఆస్పత్రికి తీసుకెళ్తున్న దృశ్యం

గోనెగండ్ల: వర్షం కురుస్తూ.. ఉరుములు, మెరుపు రావడం తో పొలం నుంచి ఇంటికి వస్తున్న రైతు అస్వస్థతకు గుర య్యాడు. చేతికి, వీపుకు గాయలై స్పృహ కోల్పోయి పడిపో యాడు. ఈ ఘటన గోనెగండ్ల గ్రామ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. గోనెగండ్లకు చెందిన అంగడి మాబుసాహె బ్ అనే రైతు గ్రామ శివారులో తనకు ఉన్న మూడు ఎకరాల భూమిలో సజ్జ పంటను సాగు చేశాడు. శనివారం సాయం త్రం పొలానికి వెళ్లగా అనుకోకుండా ఉరుములు, మెరుపు లతో తేలికపాటి వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు వస్తుండడంతో మాబు సాహెబ్ ఇంటికి వెళ్లేందుకు తన బైకు దగ్గరకు వచ్చి స్పృహ కోల్పోయి పడిపోయాడు. ఆ దారిలో ఆటోలో వెళ్తున్న ఇతర రైతులు, కూలీలు స్పృహ కోల్పోయి పడిఉన్న రైతును గమనించి గోనెగండ్ల ఆస్పత్రికి తీసుకువ చ్చారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆటోలో ఎమ్మిగనూరు ఆస్పత్రికి తరలించారు.